# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

గురువారం 27, జూన్ 2024 పేజీలు - 8


### మిర్యాలగూడలో త్వరలో

## నాలుగు ఫ్లైఓవర్స్ నిర్మాణం

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్‌: మిర్యాలగూడలోని అద్దంకి నార్కట్‌పల్లి హైవే మీద గత కొన్ని సంవత్సరాలుగా జరగుతున్న ప్రమాదాలను నివారించేందుకు త్వరలో 4 ఫ్లైవోవర్స్ నిర్మించబోతున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. మిర్యాలగూడలోని వై జ ంక్షన్ వద్ద, నందిపాడు బైపాస్, చింతపల్లి బైపాస్, ఇదులగూడ బైపాస్‌ల వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేయడానికి నిర్ణయించడం జరిగిందని తెలిపారు. కోరిన వెంటనే స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పోలీస్ అధికారులు, రెవిన్యూ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా స్వయం సహాయక సంఘాలు ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి

జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి





నల్గొండ జిల్లా బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు పెద్దపీట వేస్తుందని, ఇందులో భాగంగానే మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫాం కుట్టే బాధ్యతను అప్పగించిందని, క్యాంటీన్ల నిర్వహణ, ఇతర వ్యాపారాల వంటివి అప్పగించడం జరిగిందన్నారు. అందువల్ల వీటిలో ప్రావీణ్యం సంపాదించి ఇంకా పైకి రావాలన్నారు. బ్యాంకుల అనుసంధానంతో ఇచ్చే లోన్ల ద్వారా ప్రతి ఒక్కరు ఆదాయం వచ్చే వ్యాపారాలు, మార్గాలు ఏర్పాటు చేసుకునేలా ఏపీఎంలు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఏపిఎం వారి పరిధిలో కొత్త వ్యాపారాలు నిర్వహించుకునేందుకు ఆలోచించాలని, ఆర్థిక కార్యక్రమాలతో పాటు, మహిళలు గ్రామ స్థాయిలో అన్ని ప్రభుత్వ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, డిఆర్‌డివో నాగిరెడ్డి మాట్లాడారు, జిల్లా సమాఖ్య ప్రతినిధులు మహిళలు హాజరయ్యారు.

## నల్గొండ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడానికి అందరు కలిసి రావాలి

జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి





నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో అందరి సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం పోలీస్ శాఖ అధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల నుండి క్లాక్‌టవర్ వరకు ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందితో నిర్వహించిన ఈ ర్యాలీ డ్రగ్స్‌ని నిర్మూలిద్దాం, యువతను కాపాడుదాం, డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు, డ్రగ్స్‌ను పక్కనపెట్టు జీవితాన్ని గాడిలో పెట్టు అనే నినాదాలతో సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనిషి జీవితంలో 15-35 సంవత్సరాలు లోపు వయస్సు చాలా ముఖ్యమైనదని, జీవితాన్ని మలచుకునే ఈ వయసులో మాదక ద్రవ్యాలపై అలవాటు పడితే జీవితం నాశనం అవుతందన్నారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ దీప్తి, విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్‌డిఏ పిడి నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అయినా సరే ఆపదలో ఆదుకునే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : అన్న అంటే అర్థ రాత్రైనా ఆపదలో ఆదుకునే వాడే బీర్ల ఐలయ్య అనే మాటను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మరోసారి నిరూపించుకున్నారు. మంగళవారం రాత్రి 11:52 నిమిషాలకు బీర్ల ఫౌండేషన్ ఉచిత అంబులెన్స్ కావాలని ఓ వ్యక్తి ఆలేరు మండలం కందిగడ్డ తండా నుండి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఫోన్ చేయగా వెంటనే స్పందించి అంబులెన్స్‌ని పంపిస్తానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చెప్పారు. ఇప్పటికే ఆలేరు నియోజకవర్గంలో తన బీర్ల ఫౌండేషన్ అంబులెన్స్‌లతో అనేక మందికి ప్రాణాలుపోసి పలు ప్రమాదాల నుండి రక్షించిన విషయం తెలిసిందే.

## కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్లు మున్సిపాలిటీలలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ జీవో నెంబర్ 1037లో ప్రతిపాదించిన మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పుజెప్పాలని నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎన్ ఎమ్ ఆర్ ఫిక్స్ పే కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆలోపు ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్నట్లుగా తెలంగాణలో కూడా 21వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు పారిశుధ్య సేవలో ప్రైవేటీకరణ చర్యలు ఉపసంహరించుకోవాలని రామ్కీ తదితర ప్రైవేట్ సంస్థలతో చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు కొత్తగా నియమించుకున్న కార్మికులకు పాత కార్మికులతో సమానంగా వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని అన్నారు ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని దహన సంస్కారాలకు 30 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వయసుమీరిన అనారోగ్యం కారణంగా రిటైర్మెంట్ అయిన కార్మికుడికి ఐదు లక్షలు ఇవ్వాలని వారి కుటుంబంలోని వారసులకు అదే ఉద్యోగం కల్పించాలని కోరారు. ఆదివారం పండుగ సెలవులు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని వాటర్ వర్క్స్ ఎలక్ట్రిసిటీ కార్మికులకు కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు మున్సిపల్ కార్మికులందరికీ మొదటి ప్రాధాన్యతగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ఇంటి స్థలాన్ని కేటాయించాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు దండెంపల్లి సత్తయ్య, నల్ల వెంకటయ్య, తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండమల్ల శ్రీనివాస్, నల్లగొండ , చిట్యాల, చండూర్, దేవరకొండ ,అనుముల పట్టణ మున్సిపల్ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు పెరిక కృష్ణ, కత్తుల సైదులు, యేసు, తారమ్మ ,కొత్తపల్లి జంగయ్య ఎస్కే జానీ, నరసింహ, వెంకట్ రెడ్డి, నరసమ్మ, శోభ, చంద్రమ్మ ,సైదమ్మ, పద్మ, నాగరాజు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని గూడపూర్ సబ్ స్టేషన్ 132/33 కెవి నందు అత్యవసర మరమ్మతులు మరియు మెయింటనెన్స్ కారణంగా విద్యుత్ సరఫరా గురువారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిలిపి వేయడం జరిగింది అని మండల విద్యుత్ అధికారి సురేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సబ్ స్టేషన్ పరిధిలో వున్న గ్రామాల వినియోగదారులు అందరు సహకరించగలరని కోరారు.

# మర్రిగూడలో కనకదుర్గ వార్షికోత్సవ విజయవంతం

**జెర్రిపోతుల సైదులు కార్తీక్ గౌడ్**



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ మర్రిగూడెంలో కళ్యాణ కనకదుర్గమ్మ, పాతబస్తీ లోఅభయాంజనేయ స్వామిని దర్శించుకున్న మాధవిలత. నల్గొండ పట్టణం మర్రిగూడెంలో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ కళ్యాణ కనకదుర్గమ్మ అమ్మవారి యొక్క మొదటి వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని, వచ్చినటువంటి భక్తులకు ప్రవచనాలు తెలియజేయడం జరిగింది. అనంతరం పాతబస్తీ హనుమాన్‌నగర్‌లో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో 18 అడుగుల అభయాంజనేయ స్వామిని హైదరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కొంపల్లి మాధవి లత ఈరోజు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. ఎన్నో సంఘర్షణ తర్వాత పోరాటాల మధ్యలో ఈ యొక్క దేవాలయం నిర్మాణం కావడం ఈరోజు ఇంత పెద్దగా కలెక్టర్ అనుమతితో నిర్మించుకోవడం సంతోషించదగ్గ విషయమని మాధవి లత అన్నారు. తెలంగాణలోనే గర్భగుడిలో ఇంత పెద్ద గ్రహాన్ని పెట్టి ప్రజలందరికీ దర్శన భాగ్యం కల్పించినటువంటి కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అయోధ్యలో బాల రాముడు ఎంత అలంకరణతో ఉన్నాడో, నల్గొండ లో లో ఉన్న ఈ అభయాంజనేయ స్వామి కూడా అంతే అపురూపంగా ఉన్నాడని తెలియజేశారు, హిందూ బంధువులు అందరూ ఈ యొక్క స్వామివారిని దర్శించుకొని, స్వామివారి కృపా కటాక్షాలు పొందాలని చెప్పి మాధవి లత కోరారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ కనకదుర్గమ్మ చైర్మన్ జర్రిపోతుల సైదులు గౌడ్, పద్మ, కార్తీక్, నల్గొండ పార్లమెంట్ బిజెపి కన్వీనర్ బండారు ప్రసాద్, రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్, రావెళ్ళ కాశమ్మగారు వొంగురి రాఖి ఆలయ కమిటీ సభ్యులు గుండెబోయిన వెంకన్న యాదవ్, కస్పరజు వెంకన్న, నరాల శంకర్, మహేష్ పాల్గొనడం జరిగింది.

# కె.వి.పి.యస్. సభ విజయవంతం

**పాలడుగు నాగార్జున**






నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సమాజంలో నిచ్చెన మెట్ల వ్యవస్థ నిమ్న జాతులను అణిచివేయుటకు ఆయుధంగా ఉన్న మనుధర్మ శాస్త్రం కుల సమస్య దేశంలో నిర్మూలన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపెట్ల స్కైలాబ్ బాబు అన్నారు. కెవిపిఎస్ నల్లగొండ జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతుల 26,27 ఎం.వి.ఎన్ ట్రస్ట్ భవనంలో జరుగుతున్న సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 6486 కులాలు 28 వేల ఉపకులాలు ఉన్నాయన్నారు. తరతరాలుగా మనస్మృతి మనుధర్మ శాస్త్రం ఆధారంగా మనిషిని మనిషిగా చూసే పరిస్థితి లేదన్నారు. కులం పేరా దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయని ముఖ్యంగా కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి భారత రాజ్యాంగాన్ని తొలగిస్తామని మన ధర్మ శాస్త్రాన్ని తీసుకొస్తామని చెబుతూనే దళిత గిరిజన ప్రజల పైన దాడులు చేసి హత్యలు, అత్యాచారాలు చేసిన వాళ్లను దండలేసి ఊరేగింపులు చేయడం అంటే ఎంత కులోన్మాద భావజాలం గల ఆర్ఎస్ఎస్ మూలాలేనని అన్నారు. నేడు విద్య వైద్యం పేదలకు అందడం లేదని సంక్షేమ రంగాలపైన బడ్జెట్ కేటాయింపులు చేయడం లేదని విమర్శించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ పలాలను ప్రతి పౌరుడు అందుకునే నిజమైన రోజు రావాలంటే దేశంలో కుల వ్యవస్థ నిర్మూలించబడాలని అన్నారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులకు ఇచ్చిన హామీలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళిత బంధు ఇండ్లు ఇండ్ల స్థలాలు విదేశీ విద్యా నిధి పథకం ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇటీవల దళిత గిరిజనుల పైన దాడులు పెరిగాయని వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ సమస్యలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని అన్నారు. హాస్టల్ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా సర్వేలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి ఉద్యమాల నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇటీవల జిల్లాలో అనుమతులు లేని ప్రైవేట్ స్కూల్స్ విచ్చలవిడిగా వెలువాడుతున్నాయని వాటి నియంత్రించడంలో జిల్లా అధికారులు వైఫల్యం చెందారని అన్నారు. అనుమతులు లేని హాస్టల్లో ప్రైవేటు పాఠశాలలను మూసివేయాలని కోరారు. ఈ సందర్భంగా సుభాష్ విగ్రహం దగ్గర కెవిపిఎస్ జెండాను రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు ఆవిష్కరించారు. ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పరుశరాములు, జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, బొల్లు రవీందర్, పెరికే విజయకుమార్, ఒంటెపాక కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు దంతాల నాగార్జున, బొడ్డు బాబురావు, చిలుముల రామస్వామి, దండు రవికుమార్, దేవయ్య, తక్కెళ్ళపల్లి శ్యామ్, మల్లయ్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**దండెంపల్లి సత్తయ్య**



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మున్సిపల్‌లో పని చేసే ఎన్ఎంఆర్ పార్ట్ టైం, ఫుల్ టైం డైలీ వెజ్, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జూన్ 26న జరుగు కలెక్టరేట్ ధర్నా జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. మంగళవారం మునిసిపల్ కార్మికుల హాజరు పాయింట్ దగ్గర ధర్నా జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలనే ప్రభుత్వ నిర్ణయాన్నిఉపసంహరించుకోవాలనిగతంలో ఉమ్మడి రాష్ట్రంలో అలా చేయడం వల్ల కార్మికులకు నష్టం జరిగిన విషయం గుర్తుకు చేశారు. అలాగే ప్రభుత్వం ప్రకటించబోయే 2వ పి.ఆర్.సిలో కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని, అలాగే జీవో నెంబర్ 60-63లో సూచించిన విధంగా మున్సిపల్ లో వివిధ విభాగాల కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కేటగిరీలవారిగా వేతనాలు కొనసాగించాలని, మునిసిపల్‌లో పని చేస్తూ చనిపోయిన కార్మికులకు దహన (మట్టి)ఖర్చులు 30వేల రూపాయాలు ఇవ్వాలని, కార్మికులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు పరిష్కారం చేయడంలో స్థానిక, కమిషనర్లు,చైర్మన్ లు,మేయర్లు పట్టించుకోవడం లేదని అన్నారు. అలాగే 26 న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే మునిసిపల్ ఉద్యోగ కార్మికుల ధర్నాలో జిల్లాలోని అన్ని మునిసిపాలిటీల నుండి పెద్ద ఎత్తున కార్మికులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ కార్యదర్శి పెరిక కృష్ణ, తీగల ఎల్లమ్మ దాసరి జానమ్మ కిరణ్మయి దేవరకొండ నరసింహ దాసరి అనూష తదితరులు పాల్గొన్నారు

# నల్గొండ నియోజకవర్గం సిపిఎం సిక్షణ తరగతులు

**పాలడుగు ప్రభావతి**



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : రాజకీయ చైతన్యంతోనే ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాల్సి ఉందని ఈ నేపథ్యంలో సిపిఎం నల్గొండ నియోజకవర్గ స్థాయి శిక్షణ తరగతులు జులై 1వ తేదీన ఎఫ్‌సిఐ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్టు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి తెలియజేశారు. కనగల్లు మండల కేంద్రంలో వేముల నాగయ్య భవనంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ పాలకవర్గాలు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏకకాలంలో రైతాంగం రుణాలను మాఫీ చేయాలన్నారు ధరణిలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. మరియు అన్ని గ్రామాల నుండి ముఖ్య కార్యకర్తలు సభ్యులు క్లాసులలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా తెలియజేశారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కందుల సైదులు మండల కమిటీ సభ్యులు కానుగు లింగస్వామి ఎస్.కే.సుల్తానా సాయమ్మ ముత్యాలు రాంబాబు పాల్గొన్నారు.

# మోత్కూర్ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక





మోత్కూర్ మేజర్ న్యూస్ః మోత్కూర్ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నట్లు ప్రకటించారు. గౌరవ అధ్యక్షునిగా కడారు నర్సిరెడ్డి, అధ్యక్షునిగా మోత్కూరు ప్రదీప్ శర్మ, గౌరవ సలహాదారునిగా పోచం కన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా పంగ నర్సింగరావు, ఉపాధ్యక్షులుగా ఆకవరం శ్రీనివాసులుచారి, కాపర్తి సైమన్, కోశాధికారి గుండు ప్రసాద్, సహాయ కార్యదర్శులుగా గంట శ్రీనివాస్ రెడ్డి, ఈదునూరి కృష్ణ, ప్రచార కార్యదర్శిగా మాశెట్టి వెంకన్న, కమిటీ సభ్యులుగా చేవూరి అనిల్, కూరేళ్ల వెంకట్, ఎండి షాకీర్, వారాల రాఖేష్, బొడిగె శ్రీహరి, కూరెళ్ల విష్ణు, అవిశెట్టి యాదగిరి, గాదెబోయిన నాగరాజు, బిల్లపాటి మహేందర్ రెడ్డి, సూరారం నర్సింహా, మోత్కూర్ రమేష్, నర్రె సురేష్, ముషం శ్రీను, వారాల నరేష్, గోపాల్ దాస్ సాయి, బిల్లపాటి గోవర్ధన్ రెడ్డి, బోయినవెంకన్న, జిట్ట రాములు, కూరేళ్ల రాజశేఖర్, గనగాని రాజేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క సభ్యుడికి ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టు సమస్యలపై పోరాడనున్నట్లు తెలిపారు.

# డ్రగ్స్‌కు వ్యతిరేకంగా కిట్స్ విద్యార్థినుల ర్యాలీ

కోదాడ, మేజర్ న్యూస్ : డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి నేతృత్వంలో నిర్వహించిన ర్యాలీలో కిట్స్ విద్యార్థినులు పాల్గొన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. అధ్యాపకులు రమేష్, శ్రీను, రామకృష్ణ, రాము, శ్రీలత, అరుణ, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

## డ్రైవర్ కుందేల్ల శ్రీకృష్ణపై కేసు నామోదు

## యస్.ఐ. రాజు



డిండి,మేజర్‌న్యూస్; అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టి.ఆర్ నెంబర్ గల ట్రాక్టర్ ను బుదవారం ఉదయం పది గం॥ల సమయంలో మండల పరదిలోని తౌక్లాపూర్ గ్రామంలో పట్టుకున్నట్లు యస్.ఐ. రాజు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ శ్రీకృష్ణపై కేసు నమోదుచేసి ట్రాక్టరను పోలీస్ స్టేషన్‌కు తరలించామన్నారు. యస్.ఐ తెలిపిన వివరాల ప్రకారం ట్రాక్టర్ డ్రైవర్ కుందేల్ల శ్రీకృష్ణ, తండ్రి రేణయ్య నాగర్ కర్నూల్ జిల్లా వంగూర్ మండల పరదిలోని చింతపల్లి గ్రామస్తుడని, చింతపల్లి నుండి తౌకాలపూర్ గ్రామానికి ఇసుక తరలిస్తున్నట్లు తెలిపారు. అనుమ తులు లేకుండా ఇసుక, మట్టిని తరలించినచో చట్టపరమైన చర్యలు తీసుకోనబడు తాయని, వినయోగదారులు తమకు కావల్సిన ఇసుకగాని, మట్టిగాని ప్రభుత్వం సూచించిన ఇసుక క్వారిల నుండి అనుమతులు ఆన్‌లైన్ నుండి తీసుకోని పోందాలని తెలిపారు.

# కురుమేడులో నాలుగు తులాల పుస్తెలతాడు చోరీ

## సాగర్ హైవేపై చైన్ స్నాచింగ్

## దర్యాప్తు చేస్తున్న సిఐ నవీన్ కుమార్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం కురుమేడు గ్రామంలో నాలుగు తులాల పుస్తెల తాడు పోయిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. చింతపల్లి ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కురుమేడు గ్రామానికి చెందిన గోరేటి బక్కమ్మ భర్త నరసింహ ఊరు శివారులో ఉన్న కంచర కాలనీ వద్ద గల తన వ్యవసాయ పొలంలో వెళ్లి తిరిగి వస్తుండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆమె మెడలో ఉన్న నాలుగు తులాల బరువు గల బంగారు పుస్తెలతాడు లాక్కొని పారిపోయారు. ఇద్దరు మగ వ్యక్తులు వచ్చి ఇది ఏ ఊరు పెద్దమని అడుగుతూ ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కొని పోయారని బక్కమ్మ తెలిపారు. సంఘటన స్థలాన్ని, నాంపల్లి నవీన్ కుమార్, చింతపల్లి ఎస్ఐ యాదయ్య, మరిగూడ ఎస్ఐ రంగారెడ్డి పరిశీలించారు. స్థానిక ప్రజలను అడిగి వివరాలు సేకరించారు.

# యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ మేజర్ న్యూస్ః మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై డి మహేందర్ రెడ్డి చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని గంజాయి డ్రగ్స్ వంటి దురలవాట్లకు బానిస కావద్దని యువతకు పిలుపునిచ్చారు. అంతేకాకుండా యువత




విద్య క్రీడల్లో ప్రతిభ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ నూతి రమేష్ రాజ్, జెడ్పిటిసి వాకిటి పద్మానందరెడ్డి, బాతరాజు మా బాల నరసింహ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య బత్తిని లింగయ్య, చెరుకు శివయ్య, కాసుల వెంకన్న, బత్తిని సహదేవ్, మైసోల్ల ప్రవీణ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడి తల్లి మృతి

## పరామర్శించిన ఎమ్మెల్యే



శాలిగౌరారం మేజర్ న్యూస్ః మండల పరిధిలోని అడ్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, మాజీ వూస్ ఎంపీపి భూపతి అంజయ్య తల్లి భూపతి బక్కమ్మ అనారోగ్యంతో బుధవారం రోజు మృతి చెందింది. ఈ సమాచారాన్ని తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అడ్లూరు గ్రామానికి చేరుకొని మృతురాలి పార్ధీవ దేహానికి పూలమాలవేసి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయల ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నిమ్మల కృష్ణయ్య, వేముల గోపినాథ్, నల్గొండ శ్రీను, గరిగంటి శంకర్, మిర్యాల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రంగా మారిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

## దోమలకు నిలయంగా మారిన పాఠశాల ఆవరణం

చివ్వెంల మేజర్ న్యూస్ః బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్ధులు బడికి వెళ్లలేకపోతున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎదుట మురికి నీరు చేరి చెరువును తలపిస్తూ ఉండడంతో విద్యార్ధులు బడికి వెళ్లలేకపోతున్నారు. వర్షానికి, ఇండ్లలో వాడుకున్న నీరు మొత్తం పాఠశాల ఎదుట మురికి కుంపగా తయారైంది. దీంతో విపరీతమైన దుర్వాసన వస్తుంది. ఇప్పటికైనా అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది స్పందించి మురుగు నీరు తొలగించాలని విద్యార్ధులు తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.



# తెలంగాణ మాదిగ సైన్యం నల్గొండ జిల్లా కార్యాలయం ప్రారంభించిన తాటికొండ రాజయ్య



నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ మాదిగ సైన్యం నల్గొండ జిల్లా కార్యాలయాన్ని బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమాన్ని బలోపేతం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గంలో గానీ, పార్లమెంటులో గాని మాదిగలకు న్యాయం చేయలేదన్నారు. తెలంగాణ మాదిగ సైన్యం కార్యాలయ ప్రారంభానికి రావడం చాలా సంతోషకరమని, ఈ సందర్భంగా కత్తుల రవి కుమార్ మాదగని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఎంసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జంపాల జానయ్య, బాబు, కుర్తాల నాగరాజు, టిఎంఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, రాణి లలిత మహేష్, కమల, స్వప్న, శోభ, శివగిరి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కర్క ముత్తారెడ్డి స్మారక పురస్కారం అందుకున్న బుచ్చిరెడ్డి



నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ః కనగల్లు మండలంలోని చిన్న మాదారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లోపాధ్యాయుడి గా పనిచేస్తున్న ప్రముఖ రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డికి రాష్ట్రస్థాయి కర్క ముత్తారెడ్డి స్మారక కవితా పురస్కారం లభించింది. బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సామాజిక చైతన్య వేదిక వసుంధర విజ్ఞాన వికాస మండలి 31వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన కవితలలో నల్గొండ నుండి బుచ్చిరెడ్డి రాసిన మత సామరస్యం అనే కవిత ఎంపికైంది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు వైద్యుల మధుకర్, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి, దక్కన్ ల్యాండ్ సంపాదకులు వేద కుమార్, నాళ్లేశ్వరం శంకరం, కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. బుచ్చిరెడ్డికి పురస్కారం లభించడం పట్ల పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు, పద్మ, ఉపాధ్యాయ బృందం, విద్యార్ధులు, కవులు, రచయితలు అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్యే పద్మావతికి ఘన సన్మానం

కోదాడ, మేజర్ న్యూస్ : మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే పద్మావతిని ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జడ్పీటీసీ కృష్ణ కుమారి శేషు, వైస్ ఎంపీపీ లిక్కి గురవమ్మ, అమరనాయిని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.



# డ్రగ్స్ వ్యతిరేక ర్యాలి

## మత్తు పదార్థాలు వాడితే చట్టపరమైన చర్యలు

### యస్.ఐ. రాజు




డిండి, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం డిండి మండల కేంద్రంలో పోలీస్ వారి ఆద్వర్యంలో శ్రీశైలం హైద్రాబాద్ ప్రదాన రహదారిపై కళాశాల, పాఠశాలల విద్యార్థినీ విద్యార్దులచే అవగాహాన ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తు పదార్ధాలను వినియోగించరాదంటు, మత్తుకు దూరంగా యువత వుండాలని పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు. ఈ సందర్బంగా యస్.ఐ. రాజు మాట్లాడుతు, అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్బంగా పై అదికారుల ఆదేశానుసారం ఈ కార్యక్రమం చేపట్ట్యామని అన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్దాలను వినియోగించకుండా వుండే విదంగా ప్రతి ఒక్కరు బాద్యతను తీసుకోవాలని కోరారు. ఎవరైన చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినా, మత్తు పదారాదలను వాడిన, అమ్మకం జరిపిన పోలీస్‌వారికి తేలియజేయాలని కోరారు. యువత భవిశత్తును కపాడడంలో అందరు బాగస్వాములు కావాలని, మత్తు పదార్దాం వాడడం వట్లా ఎలాంటి అనర్దాలు జీవితంలో చోటు చేసుకుంటాయో తెలిపిందుకే ఈ అవగాహాన ర్యాలి నిర్వహించచడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో డిండి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్దినీ విద్యార్దులు దాదాపుగా 250 మంది . పోలీస్ సిబ్బంది, స్తానిక యువకులు తదితరులు పాల్గోన్నారు.

**హాలియా :** హాలియా పట్టణ కేంద్రంలో పోలీస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణ ర్యాలీ





అవగాహన హాలియా సెంటర్లో నిర్వహించడం జరిగినది. హాలియా మున్సిపల్ చైర్మన్ ఎడవెల్లి అనుపమ నరేందర్ రెడ్డి పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. సిఐ జనార్దన్ గౌడ్ ఎస్ఐ సతీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ నివారణ రాష్ట్రంగా ఏర్పాటు చేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నారని. హాలియాలో గంజాయి డ్రగ్స్ లాంటి మార్గద్రవ్యాల వ్యసనాలకు ఎంతో మంది యువత బానిసలుగా మారి వారి జీవితంతో పాటు వారి కుటుంబ సభ్యుల జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారు. అలాంటి పరిస్థితి ముందు ముందు ఉండకూడదని గంజాయి డ్రగ్స్‌ని పూర్తిగా నిర్మూలన చేసేందుకు మేమున్నామని ధైర్యం చెప్పారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మారక ద్రవ్యాల వ్యసనాలకు బానిసలు అవుతూ ఉన్న యువకుల తల్లిదండ్రులకు కూడా బాధ్యత వ్యవహరిస్తూ వారి పిల్లల అలవాట్లపై శ్రద్ధ వహిస్తూ వారిని ఒక దారిలో పెట్టాల్సిన అవసరం చాలా ఉంది. అలాగే గంజాయి డ్రగ్స్ సేవించే వారి వ్యాపారం చేసే వారి వివరాలు ఎవరికీ తెలిసిన వెంటనే పోలీస్ వారికి ఇన్ఫర్మేషన్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి. ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పిల్లి ఆంజనేయులు. నాగిరెడ్డి. గార్లపాటి ప్రసాద్. ఐడి పార్టీ శ్రావణ్ కుమార్ ర్యాలీలో పోలీస్ సిబ్బంది, రాజకీయ నాయకులు, యువత, అధికసంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

**నేరేడుచర్ల :** నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గుడిపాటి లక్ష్మయ్య ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో మత్తు పదార్ధాలపై ర్యాలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తాత్కాలిక ఆనందం కోసం సరదాగా ప్రారంభమయ్యే మాదక ద్రవ్యాల వినియోగం క్రమం



గా వ్యక్తులను బానిసలుగా మారుస్తుందని, యువత వీటికి అలవాటు పడితే బంగారు భవిష్యత్తు అందకారంగా మారడంతో పాటు వారి కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. యువత గంజాయి తదితర మత్తు పదార్ధాలకు అలవాటుపడుతున్నారు. వీటికి బానిసలుగా మారిన ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే త్వరగా కోలుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

**మునుగోడు :** నవ సమాజ నిర్మాణం కోసం డ్రగ్ మహమ్మారిని నిర్మూలించాలి అని




ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పై స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో పాఠశాల విద్యార్థులు వ్యాపారస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు హైస్కూల్ విద్యార్థుల చేత ర్యాలి నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలందరిలో డ్రగ్ మహమ్మారిని నిర్మూలించడం కోసం పిల్లలను, ప్రజలను భాగస్వాములను కావాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వలన పిల్లలు, యువకులు చేడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా యువకులు మాదక ద్రవ్యాలకు లోనుకాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. మాదక ద్రవ్యాల విషయంలో ఏలాంటి సమాచారం అన్న పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాదారపు అంజయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, ఎండీ అన్వర్, చంద్రస్వామీ, గుర్రాల పరమేశ్, వేదాంతం గోపీనాథ్, నేరటి మల్లేష్, ప్రభాకర్, విద్యార్థులు ఉపాధ్యాయుల వ్యాపారస్తులు పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్ :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎంపిడిఓ వెంకటేశ్వర్ రావు అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు మానవ శరీరానికి హాని కలిగించే కొన్ని పదార్థాలని, వీటిని ప్రపంచమంతా డ్రగ్స్ అని వ్యవహరిస్తారని అన్నారు. మాదక ద్రవ్యాల వాడకం ఒక ప్రమాదమైన వ్యసనమని, ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనదన్నారు. ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాల కన్నా తీవ్రమైన ప్రభావం చూపిస్తాయని వివరించారు. ఎస్ఐ పెరిక రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులకు మత్తుపై వచ్చే సమస్యలపై అవగాహన కల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 5.6 శాతం జనాభా అనగా 185 మిలియన్ల మంది ఇలా మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు అంచనాలు తెలుపుతున్నాయని అన్నారు. మత్తుకు అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారని అన్నారు. ఒకసారి మత్తుకు బానిసలైన తర్వాత వాటిని పొందేందుకు ఎంతటి అకృత్యాలు, నేరాలు చేయడానికి వెనుకాడరని తెలిపారు. మాదక ద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్స్టెన్సస్ చట్టాన్ని చేసిందని, ఈ మత్తు మందులు పండించేవారూ, వ్యాపారం చేసేవారు, తమతో కలిగివున్నవారు చట్టపరంగా కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. మండల వైద్యాధికారి స్రవంతి మాట్లాడుతూ పలు రకాల మత్తు పదార్థాలు తీసుకోవడం వలన తీసుకున్నప్పుడు మనిషి వాస్తవ పరిస్థితికి భిన్నంగా ఆలోచించాలా చేస్తాయని, డెలీరియం అనే దశకు దారి తీసిన తర్వాత రాత్రికి, పగటికి తేడా తెలియదని తెలిపారు. ఉదాహరణకు చేతిలో ఫోన్ లేకపోయినా ఫోన్ ఉన్నట్లు ఊహించుకోవడం, కిటికీలను తలుపులుగా భావించడం, లేని మనుషులను ఉన్నట్లుగా ఊహించుకోవడం లాంటివి జరుగుతూ ఉంటాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నకిరేకంటి రవి, ఏపిఎం అజయ్, ఒగ్గు సోమయ్య, వరకాల అంజయ్య, మధుసూదన్ రెడ్డి, నాగయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**నిడమనూర్ :** నవ సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని



నిడమనూరు ఎస్సై గోపాలరావు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నిడమనూరు బస్టాండ్ నుండి రామాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత మత్తు పదార్దాలకు బానిసలు కాకుండా ఉండాలన్నారు. మత్తు అనే మహ మ్మారి నుంచి కాపాడేందుకు ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందని యువత గ్రహించాలన్నారు. ఈ సందర్భంగా హాజరైన పలువురు యువకులు మాట్లాడుతూ మాదకద్రవ్లా ఉచ్చులో పడకుండా మానవాళిని రక్షించేందుకు, మాదక ద్రవ్యాల వాడకం లేని సమాజాన్ని సృష్టించేందుక తమవంతు సహకారం అందించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యువకులు, వివిధ పార్టీల నాయకులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్ధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేకల అభినవ్ ఆర్చ్ ప్రారంభం

## ఎమ్మెల్యే పద్మావతి





కోదాడ, మేజర్ న్యూస్ : చెస్ చిచ్చర పిడుగు, దివంగత ఆసియా చెస్ చాంపియన్ మేకల అభినవ్ పేరుతో నయానగర్‌లో నిర్మించిన స్వాగత ద్వారం (ఆర్చ్)ను ఎమ్మెల్యే పద్మావతి ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే చందర్ రావు, మునిసిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్, అభినవ్ తల్లిదండ్రులు మేకల అరుణ, వెంకటేశ్వర్లు, బత్తినేని హనుమంతరావు, లక్ష్మీనారాయణరెడ్డి, బొలిశెట్టి కృష్ణయ్య, జె సత్యనారాయణ, ఎంపీపీ మల్లెల రాణి, జడ్పీటీసీ కృష్ణ కుమారి, జాస్తి సుబ్బారావు పాల్గొన్నారు.

# హస్తినాలో ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ మేజర్ న్యూస్ః బుధవారం ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జీ దీపదాస్ మున్షీ, రాష్ట్ర ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆయన వెంక దేవరకొండ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు వెళ్లారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులను 26 మంది లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,ప్రజల సంక్షేమం కోసం మరియు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు.భువనగిరి వ్యాప్తంగా ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న ఇబ్బందులు ఉన్న వారికి అందుబాటులో ఉంటున్నామని, హాస్పిటల్స్‌లో ఎమర్జెన్సీ ఉన్న బాధితులకు ఎల్‌ఓసి వెంటనే అందజేస్తున్నామని, సీఎం రిలీఫ్ ఫండ్ కూడా ఎక్కువ త్వరగా అందిస్తున్నామని ఆయన తెలిపారు. రామలింగంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి కూడా ఈమధ్య ప్రమాదంలో చేయి కోల్పోతే కుత్రిమంగా చేయి చేపించామని భువనగిరి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న ముందుండి ఆదుకుంటామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మడుగుల ప్రభాకర్ రెడ్డి ,జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి ,మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్,వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, ఎంపీడీవో భాస్కర్ గౌడ్ , తహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కాందాడి భూపాల్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి,ఎమ్మార్వై వెంకట్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేష్, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జాతీయ అవార్డు అందుకున్న మునిని సత్యం




దేవరకొండ మేజర్ న్యూస్ః దేవరకొండ పట్టణానికి చెందిన మునిని సత్యం జూన్ 25వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన బహుజన వెస్టర్న్ రైటర్స్ ఏడవ రాష్ట్రస్థాయి సమావేశం సందర్భంగా వెస్ట్రన్ ఇండియన్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ వారు అందించేటటువంటి అవార్డులలో భాగంగా జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ నల్ల రాధాకృష్ణ చేతుల మీద మునిని సత్యం జాతీయ అవార్డును అందుకున్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన జడ్పీ చైర్మన్

## - భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

## - ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదనపు గది ప్రారంభం

## - జూలూరులో ఆరోగ్య ఉప కేంద్రం నూతన భవనానికి శంకుస్థాపన





భూదాన్‌పోచంపల్లి, మేజర్ న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జడ్పీ నిధులతో నిర్మించిన అదునపు గదిని జడ్పీ చైర్ పర్సన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా మండల పరిధిలోని జూలూరు గ్రామంలో జూలూరులో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మడుగుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పాపారావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి యశోద,మండల వైద్యాధికారి శ్రీవాణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పోతిరెడ్డి, లక్ష్మణ్,ఎంపీడీవో భాస్కర్ గౌడ్, తహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి ,కళ్లెం రాఘవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, రాజీవ్ గాంధీ సంఘటన్ జిల్లా అధ్యక్షుడు గునిగంటి రమేష్ గౌడ్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి, మండల పార్టీ మహిళ అధ్యక్షురాలు నోముల మమత బస్వా రెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షుడు కాసుల అంజయ్య, ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, జితేందర్ రెడ్డి ,మహేష్,బాబు, నరసింహ, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే కుంభం





వలిగొండ మేజర్ న్యూస్ః మండల పరిధిలోని పొద్దుటూరు వలిగొండ గ్రామాలలో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి మంజూరైన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బుధవారం జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల ప్రజలు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు, జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, వైస్ ఎంపిపి బాతరాజు ఉమా బాల నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ప్రింటెడ్ చీరలను అరికట్టి చేనేత పరిశ్రమకు చేయూతనిస్తాం

## రాష్ట్ర చేనేత, జౌళి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఎం.వెంకటేశం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : నకిలీ ప్రింటెడ్ చీరలను అరికట్టి చేనేత పరిశ్రమకు చేయూతనందిస్తామని రాష్ట్ర చేనేత ,జౌళి ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఎం.వెంకటేశ అన్నారు. బుధవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని పోచంపల్లి టై అండ్ డై చీరల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రజతోత్సవ భవనంలో టై అండ్ డై అధ్యక్షుడు భారత లవ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా చేనేత జోలి సహాయ సంచాలకులు విద్యాసాగర్ తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చేనేత పరిశ్రమ ప్రింటెడ్ , నకిలీ చీరలతో పూర్తి సంక్షోభం ఎదుర్కొంటున్న నేపథ్యంలో పరిశ్రమ మనుగడకు కోసం తీసుకోవాల్సిన చర్యలపై వ్యాపారస్తులతో కలిసి సమీక్ష సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ ఆన్లైన్లో చేనేత ఉత్పత్తుల నకిలీలు ప్రింటెడ్ చీరలపై ఎన్నో కేసులు నమోదు చేశామని ,త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా దాడులను ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. సంబంధించి చేనేత ఉత్పత్తిదారులు నూతన డిజైన్లు మార్కెటింగ్ లో ముందుకెళ్లాలని ఆయన సూచించారు. పరిశ్రమ సంబంధించిన అభివృద్ధి అన్ని ప్రభుత్వం విధాలుగా ఆలోచిస్తుందని దీనికి సంబంధించిన నివేదికను త్వరలోనే ప్రభుత్వానికి అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టై అండ్ డై గౌరవ అధ్యక్షులు కర్నాటి బాలరాజు,కార్యదర్శి ముస్కూరు నరసింహ, ఉపాధ్యక్షులు ఈపురి ముత్యాలు, కోశాధిపతి మంగళపల్లి రమేష్, సహ కార్యదర్శులు వనం దశరథ, సీత సుధాకర్, సభ్యులు సీత భవాని, కందగట్ల శంకరయ్య, సీత కృష్ణ, నామాల శ్రీనివాస్, రచ్చ భాస్కర్, వేముల నరేష్, సభ్యులు, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గంజి యుగంధర్, చేనేత కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాల పై డిఎల్పివో విచారణ

## - చేనేత సహకార సంఘంలో జరిగిన అక్రమాల పై వివరాలు సేకరిస్తాం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని చండూరు రోడ్‌కు సర్వే నెంబర్ 78లో కొంత మంది ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా కట్టడాలు నిర్మిస్తున్నారని మండల కేంద్రానికి చెందిన కొంతమంది జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసినారు. జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని చండూరు రోడ్లో సర్వే నెంబర్ 78 లో నిర్మించిన అక్రమ కట్టడాలను డిఎల్పిఓ కె.వెంకటేశ్వర్లు స్థానిక పంచాయతి కార్యదర్శితో కలిసి పరిశీలించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మించారన్నారు. గ్రామపంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు కూడా తీసుకోలేదన్నారు. చేనేత సహకార సంఘా నికి ఇచ్చిన 20 గుంటల భూమిలో కొంత మంది పాలక వర్గం సభ్యులు తప్పుడు రిజిస్ట్రేషన్లపై జరిగిన అక్రమాలను గతంలో పని చేసిన అధికారుల నుండి వివరాలు సేకరిస్తాం అన్నారు. తదుపరి విచారణ నిమిత్తం జిల్లా పంచాయతీ అధికారికి నివేదిక సమర్పిస్తామన్నారు. ఇక నుంచి ఎవరు కూడా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలను నిర్మించవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి స్వరూపారాణి, జూనియర్ అసిస్టెంట్ ఎన్.శ్రీధర్, మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.రాజశేఖర్ రెడ్డి, కోరాటికల్ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా

## కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ అధికారులు : బిజెపి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేస్తున్న కబ్జాదారులకు ప్రభుత్వ అధికారులు కొమ్ముకాస్తున్నారని బిజెపి శ్రేణులు మండిపడుతున్నారు. సర్వే నెంబర్ 82 , నిజాంపేట్ లో 5 ఎకరం ప్రభుత్వ భూమి నిజాంపేట్ కార్పొరేషన్ అవసరాలకి సర్వే చేసి, నాలుగ ఎకరాలలో పార్క్ చేపట్టారు. కాగా ఎకరం స్థలం గతంలో పలుమార్లు కబ్జాకు గురైన ప్రతిసారి మున్సిపల్ రెవెన్యూ అధికారులు రక్షించారు. ఈసారి వేయి గజాలు కబ్జాపై మున్సిపల్ రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకుండా సహకరించడంపై బిజెపి నాయకులు అసహనం వ్యక్తం చేస్తూ మంగళవారం మున్సిపల్ రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిజాంపేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ గ్రామంలో సర్వే నంబర్ 82 ఐదు ఎకరాల స్థలం 2019 లోఎమ్మార్వో పంచనామ చేసి కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ కి భూమి స్వాధీనం చేయడం జరిగిందన్నారు. ఈ ఐదు ఎకరాల స్థలంలో దాదావు 4 ఎకరాల స్థలంలో పార్కుగా తీర్చిదిద్దడమే కాకుండా ఫెన్సింగ్ కూడా వేయడం జరిగిందన్నారు. ఈ ఫెన్సింగ్ లో కూడా దాదావు 300 గజాలు బయట వ్యక్తులు ఆక్రమించుకొని ఫెన్సింగ్ తొలగించి బోర్వెల్ కూడా వేయడం జరిగిందని తెలిపారు. ఈ 300 గజాల స్థలాన్ని ఇప్పటివరకు మున్సిపల్ అధికారులు వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయలేదని, భూమి స్వాధీనం చేసుకోలేదన్నారు. ఇటీవల కాలంలో మిగిలిన ఒక ఎకరం స్థలంలో మాదే స్థలం అంటూ అనుమతి లేకుండా ప్రభుత్వ స్థలంలో అక్రమంగా కబ్జా చేసి, సిమెంట్ ఫెన్సింగ్, చిన్న రూమ్ వేసుకొవడం జరిగిందన్నారు. మూడుసార్లు ఈ ప్రభుత్వ భూమిని కబ్జాకు ప్రయత్నించగా మున్సిపల్ , రెవెన్యూ అధికారులు కలిసి కూల్చి వేయడం జరిగిందన్నారు. పట్టు వదలను విక్రమార్కుడులాగా ప్రభుత్వ భూమిలో సిమెంట్ పోల్స్ పాతుకొని పెయింట్ కూడా వేసుకొని మళ్ళీ నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్న మున్సిపల్, రెవెన్యూ




అధికారులు చర్యలు తీసుకోకుండా, కబ్జాదారులకి సహకరిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వ భూమి కబ్జాదారుడుపై పోలీస్ కేసు నమోదు చేసి, ప్రభుత్వ భూమిని రక్షించి, ప్రజా అవసరాలకు వినియోగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి గొల్ల కృష్ణ ,రాష్ట్ర మైనార్టీ మోర్చా మహిళా ప్రముఖ అమలేశ్వరి, సెక్రటరీ అరుణ్ రావు, ఓబిసి మూడు చేప ప్రధాన కార్యదర్శి ముఖేష్, సీనియర్ నాయకులు పద్మ ప్రసాద్, కౌసల్య కాలనీ ప్రదీప్, మల్లంపేట్ ఆంజనేయులు, సోను, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్ఎల్ఏ, మేడిపల్లిని పరామర్శించిన మాజీ మంత్రి కెటిఆర్ బిఆర్ఎస్ ఎమ్ఎల్ఏలు





ఆల్వాల్ మేజర్ న్యూస్ : ఇటీవల కరీంనగర్, చొప్పదండి నియోజకవర్గ శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ను బుధవారం ఆయన నివాసం లో స్థానిక ఆల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల విజయం శాంతి శ్రీనివాస్ రెడ్డి తో కలసి బి. ఆర్. ఎస్. వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు,ఎమ్. ఎల్. సి., షాంబీ పూర్ రాజు, పాడి కౌశిక్ రెడ్డి, వివేక్, బాల్క సుమన్ లు పరామర్శించారు. రూపాదేవి ఆత్మ హత్య చేసుకోవడం చాలా భాధాకరమణి, మీ అన్యోన్య దాంపథ్య జీవితానికి తీపిగుర్తులుగా మిగిలిన మీ ఇద్దరు పిల్లలు భవిష్యత్తుకోసం మీరు మనో ధైర్యాన్ని కూడగట్టుకొని ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా రూపాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నారులను దగ్గరకు తీసుకోని ఆశీస్సులను అందించారు.

## వైఆర్‌జీ కేర్ సునీతి సోలమన్ మెమోరియల్ సింపోజియం ప్రకటన



హైదరాబాద్, మేజర్‌న్యూస్: వైఆర్ గైతోండే మెడికల్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (వైఆర్‌జిఎంఈఆర్ఎఫ్) యొక్క యూనిట్ అయిన వైఆర్ జీకేర్ సునీతి సోలమన్ మెమోరియల్ సింపోజియంను నిర్వహించనున్నట్టు వైఆర్‌జిఎంఈఆర్ఎఫ్ మేనేజింగ్ ట్రస్టీ సునీల్ సుహాస్ సోలమన్ ప్రకటించారు. ఈ సింపోజియం పద్మశ్రీ డాక్టర్ సునీతి సోలమన్, వైఆర్‌జిఎంఈఆర్ఎఫ్ వ్యవస్థాపక ధర్మకర్త ఆరోగ్య సంరక్షణకు ఆమె చేసిన సేవలకు స్మారక చిహ్నంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఈవెంట్ విశిష్ట అతిథులు, సహకారులు, కమ్యూనిటీ నాయకులు ఆరోగ్య సంరక్షణ నిపుణులు, ఆమె జీవితాన్ని జరుపుకోవడానికి ప్రజారోగ్య పరిశోధనలో ప్రస్తుత పురోగతుల గురించి ఈ సమావేశంలో చర్చిస్తారన్నారు. సునీతి సోలమన్ మెమోరియల్ సింపోజియంలో జాన్స్ హాప్‌కిన్స్ యూనివర్శిటీ (జిహెచ్‌యు)లోని స్కూల్ ఆఫ్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ గ్రెగొరీ లూకాస్, గుప్తా-క్లిన్స్‌కీ ఇండియా ఇనిస్టిట్యూట్ కో-చైర్ డాక్టర్ అమిత గుప్తా ప్రజెంటేషన్‌ను ప్రదర్శిస్తారన్నారు. భారతదేశానికి ఇనిస్టిట్యూట్ యొక్క నిబద్ధత. దీని తర్వాత కోవిడ్-19 నుండి పాఠాలపై ప్యానెల్ చర్చ జరుగుతుంది, ఇక్కడ జిహెచ్‌యూ, అబాట్ లాబొరేటరీల నిపుణులు, క్లినికల్ ప్రోటోకాల్స్‌ను స్థాపించడం, సామాజికంగా దూరమైన ప్రపంచంలో పరిశోధనలు చేయడం భవిష్యత్తులో వచ్చే అంటువ్యాధులకు సంబంధించిన దయాగ్నోస్టిక్‌లను అభివృద్ధి చేయడం వంటి కీలకమైన అంశాలను కవర్ చేస్తారని తెలిపారు. మరింత సమాచారం కోసం, దయచేసి డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ వై ఆర్ జీ కేర్ డాట్ ఓఆర్‌జిని సందర్శించాల్సిందిగా కోరారు.

## సుధాకొలచన అక్షర చినుకులు ‘నేను ఏమవను?।



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ‘సుధ’కొలచన రాసిన తాజా కవిత్వం ‘నేను ఏమవను?’లో 54 కవితలు ఉన్నాయి.ప్లాస్టిక్ భూతంపై సుధ ఘాటుగా స్పందించింది.తెలివి తెచ్చుకోకపోతే గల్లంతైతవ్ అని హెచ్చరిస్తుంది(పే29).ఆడపిల్ల జీవితాంతం చేసే త్యాగాలను ఆమె కవిత్వీకరించారు. మరోచరిత్రను లిఖించాలని, ఎవరికోసమే కాకుండా ‘నీకోసమే నువ్వు’ అని ఆడపిల్లలకు ఆమె ధైర్యాన్నిస్తుంది.(పే46).‘వెళ్ళేప్పుడు అన్నీ వదలక తప్పదు అందరినీ కలుపుకుని నడువు’అని అంద రికి హితవు చెబుతుంది కవయిత్రి. భ్రూణహత్యలపై కవయిత్రి తీవ్ర ఆవేదన పడ్తుంది.‘అంతరించిపోతున్న జీవాల జాబితాలోకి చేర్చకండి ..నన్ను పుట్టనివ్వండి’అని శిశువు పడే రోదనను ఆమె కవిత్వం చేసారు.(పే90).‘నా హృదయాకాశపు భావ మేఘాల నుండి జాలు వారు అక్షర చినుకులు..మురిపించే మైమరిపించే కవిత్వం అమరం! అంటుంది కవయిత్రి.’ (పే115).ఈ కవిత్వాన్ని సుధ తన తల్లిదండ్రులు బి.అన్నపూర్ణ, లక్ష్మణశాస్త్రిలకు అంకితమిచ్చారు. ఈ కవిత్వం మనల్ని కదిలిస్తుందనడంలో సందేహం లేదు!

## ఘనంగా కటికరెడ్డి అరవింద్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బీ.ఆర్.ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం బిఎన్‌రెడ్డినగర్‌లో బిఆర్ఎస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన వేడుకల కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్‌తో నాయకులతో పాటు అభిమానులు, మిత్రులు పాల్గొని అరవింద్‌రెడ్డిని గజమాలలతో సత్కరించి పుట్టిన రోజు శుబాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ మహిళా నాయకులు నిర్మలాదేవి, సువర్ణారెడ్డిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళా కార్యకర్తలు అరవింద్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడుగా, డివిజన్ అధ్యక్షునిగా ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి సహకారంతో డివిజన్‌లోని కాలనీలలో కావాల్సిన మౌళిక సదుపాయలు కల్పనతో పాటు సమస్యలను పరిష్కరించిన అరవింద్‌రెడ్డి రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఈసందర్భంగా పలువురు నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్ఫూర్తి పురస్కారం



వసుంధర విజ్ఞాన వికాస మండలి’ 31 వార్షికోత్సవం సందర్భంగా రమాదేవి కలకర్ణికి విద్యారంగంలో చేస్తున్న కృషికి స్ఫూర్తి పురస్కారాన్ని ప్రదానం చేసారు.
**-ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

## దోమల నివారణకు చర్యలు తీసుకోండి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కాముని చెరువు, మైసమ్మ చెరువు, ముల్లకత్వ చెరువు ల్లో కలుషిత జలాల వలన పేరుకు పోయిన గుర్రపుడెక్క తో విపరీతమైన దోమల తో పగలు రాత్ర అనే తేడా లేకుండ వాటి బారిన పడి రోగాల పాలవుతున్న ఈ చెరువుల చుట్టుపక్కల ఉన్న 2572 కుటుంబాలు దాదావు 10 వేల పైచిలుకు జనాభా కలిగిన రెయిన్బో విస్టాస్ రాక్ గార్డెన్, 1290 కుటుంబాలు 4 వేల పైచిలుకు జనాభా, రెయిన్బో విస్టాస్ ఫేస్1 450 కుటుంబాలు దాదావు 2 వేల జనాభా మరియు చుట్టుపక్కల కాలనీలైన సేవాలాల్ నగర్, రాఘవేంద్రనగర్,కైత్లాపూర్, మైస్టిక్ హిల్స్,సప్దార్ నగర్, ఆంజనేయ నగర్, గాయత్రినగర్ కాలనీల దోమల సమస్య కు కైత్లాపూర్, సేవాలాల్ నగర్ మధ్య ఉన్న ఇరుకైన రోడ్డు విస్తరణ కు నోచుకోక తద్వార నిత్యం విపరీతమైన ట్రాఫిక్ సమస్య కు పరిష్కారం చూపమని స్థానిక శాసనసభ్యులు మాధవరం కృష్ణరావు గారిని కలిసి వినతిపత్రం అందజేసిన రేయిన్బో విస్టాస్ అధ్యక్షులు బండి.మధుసూదనరెడ్డి,రామిడి.ప్రమోద్ రెడ్డి,టి.రామ్ కిరణ్,పూసపాటి తదితరులు

# విశ్వవిఖ్యాత ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ

## మాజీ జెడ్పి చైర్మన్ సిడి రవి కుమార్

## తెలుగుదేశం పార్లమెంటు అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డి



పాలకవీడు మేజర్ న్యూస్ః సినీ, రాజకీయ రంగంలో నంబర్‌వన్‌గా నిలిచి యుగపురుషునిగా ఎన్టీఆర్ కీర్తించబడ్డారని మాజీ జెడ్పి చైర్మన్ సిడి రవికుమార్, తెలుగుదేశం నల్గొండ పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డిలు అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని పాలకీడు మండలం, అలింగాపురం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పేద వానికి కూడు, గుడ్డ అందిచి పేదల దేవుడిగా ఎన్టీఆర్ నిలిచాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇంఛార్జీ మండవ వెంకటేశ్వర్లు గౌడ్, ఎన్టీఆర్ అభిమానులు, మాజీ ఎంపిపి చెన్నబోయిన సైదులు, రౌతు వెంకటేశ్వర్లు, చావా వీరభద్రారావు, కొమ్మగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఘనంగా బొక్క జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు





బీబీనగర్,మేజర్,న్యూస్ః రైతు సమన్వయ సమితి మాజీ మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీ లింగబసవేశ్వర స్వామి ఆలయంలో బొక్క జైపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.అదేవిధంగా బొక్క జైపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా యాదాద్రి పరిధిలోని సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమంలో భువనగిరి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కొలను లావణ్యదేవేందర్ రెడ్డి సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,గ్రామశాఖ అధ్యక్షులు, విద్యార్థి,యువజన విభాగం నాయకులు,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట పాల సొసైటీ చైర్మన్‌గా సందిల భాస్కర్ గౌడ్

రాజాపేట మేజర్ న్యూస్ః రాజాపేట మండల కేంద్రంలోని మదర్ డైరీ పరిధిలోని పాల సొసైటీ చైర్మన్‌గా సంధిల భాస్కర్ గౌడ్ ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన



చైర్మన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి చెప్పారు. నూతన డైరెక్టర్లుగా అమ్మపురం పద్మ, చెలిమలపల్లి నాగరాజులు ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులతోపాటు కాంగ్రెస్, బిజెపి, ఇతర పార్టీల నాయకులు ఎన్నికకు కృషి చేసినందుకు ఆయన కృతజ తలు తెలిపారు. అనంతరం భాస్కర్‌గౌడ్‌ను పలువురు ప్రజాప్రతినిధులు అన్ని పార్టీల నాయకులు, డైరెక్టర్లు, పాడి రైతులు అభినందించి సత్కరించారు.

## హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని మగ్దుంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు యంజాల రాజు,మట్ట ఉపేందర్,క్యాసాని కొండల్‌లు 42 మంది పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు దాతల సహకారం సద్వినియోగం చేసుకొని క్రమ శిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థుల కోసం హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులను పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# యధేచ్ఛగా కొనసాగుతున్న విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

## ఎలాంటి పర్మిషన్ లేకుండా బుక్స్,యూనిఫామ్ అమ్ముతున్న స్కూల్‌లపై చర్యలు తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడీయ రాజు

బీబీనగర్,మేజర్,న్యూస్ః యధేచ్ఛగా కొనసాగుతున్న విద్యా వ్యాపారాన్ని అదేవిధంగా ఇష్టానుసారంగా ఎలాంటి అనుమతులు లేకుండా బుక్స్,యూనిఫామ్ అమ్ముతున్న స్కూల్‌లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడీయ రాజు డిమాండ్ చేశారు.బుధవారం మండలకేంద్రంలోని ఎమ్ఈఓ కార్యాలయంలో



సహాయ సమాచార అధికారి శ్రావణ్‌కు విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది అంగట్లో సరుకుగా మారుస్తూ,విద్యను వ్యాపారంగా చేసుకుని ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటూ అమాయక తల్లిదండ్రులను మోసం చేసి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు.ప్రైవేటు,కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని,విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు.స్కూల్స్‌లలో నోట్ బుక్స్,టై,బెల్ట్ అమ్ముతూ విద్యను వ్యాపారంగా మార్చుకున్నారని అన్నారు.ఫీజుల నియంత్రణ చట్టం తీసుకవచ్చామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన ఇప్పటి వరకు ఎలాంటి చొరవ తీసుకోలేదని అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల చదువు కోసం లక్షల ఫీజుల కడుతున్నారని,ప్రభుత్వ విద్యారంగంపై తల్లిదండ్రులను నమ్మకం లేకుండా పోతుందని,ప్రభుత్వ పాఠశాలలో సరైన మౌలిక వసతులు లేవని అన్నారు.ఇతర రాష్ట్రాల మాదిరిగా మన రాష్ట్రంలో కూడా ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని,ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు ప్రైవేటు స్కూల్లో ఫీజులో 25శాతం రాయితీ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు లోకదాసు పవన్,మండల కమిటి సభ్యులు గౌతమ్,పవన్,దీక్షత్,వంశీ,అఖిల్,తదితరులు పాల్గొన్నారు.

# యువత గంజాయి, డగ్స్‌కి దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

## ఇన్చార్జీ ఎస్సై శేఖర్



అడవిదేవులపల్లి మేజర్ న్యూస్ః యువత మత్తు పదార్థాలు వాడుతూ పెడదారిత పడుతూ అనారోగ్యం బారిన పడుతున్నారని, తల్లిదండ్రులు, పిల్లల నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని డ్రగ్స్ వాడినట్లయితే చట్టరిత్యీ శిక్ష తప్పదని ఇంచార్జీ ఎస్సై శేఖర్ హెచ్చరించారు. అంతర్జాతీయ డ్రగ్స్ నిరోధక దినోత్సవం సందర్భంగా అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని హైస్కూల్ నుండి బస్టాప్ వరకు విద్యార్థులు, యువత ప్రజలతో కలసి డ్రగ్స్ వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. యువత డ్రగ్స్‌ను రూపుమాపేందుకు పోలీసువారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శేఖర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడను డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దుతాం

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్ః పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలన ర్యాలీని జెండా ఊపి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్టంగా ఏర్పాటు చేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నారన్నారు. అందులో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గంను డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దాలని బలంగా నిర్ణయించడమైనదని తెలిపారు. యువకులు మారకద్రవ్యాల వ్యసనాలకు బానిస అవుతున్నారని, తల్లి దండ్రులు కూడా వారి పిల్లల అలవాట్లపై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, విద్యార్థులు, అంబేద్కర్ యువజన సంఘ నాయకులు స్వచ్ఛంద సంస్థలు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# హోమంలో పాల్గొన్న భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమై నాయి. ఉదయం నారసింహ హోమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 19,74,929.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





చివ్వెంల, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలో ర్యాలీ, యువత మత్తు పదార్థాలకు లోనవ్వకుండా దూరంగా ఉండాలని ఆ దిశగా అనుబంధ శాఖల అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కొత్త బస్టాండ్ వద్ద నుండి సద్దల చెరువు ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన ర్యాలీలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో భాగంగా యువతకు, విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుర్వినియోగం అలాగే అక్రమ రవాణపై అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ యం. నాగేశ్వరరావు, డిఎస్పీ రవి కుమార్, డిఎంహెచ్‌వో కోట చలం, డిఐఈవో కృష్ణయ్య, డ్రగ్ ఇన్స్‌పెక్టర్, ఎక్సైజ్ జిల్లా ఆఫీసర్ లక్ష్మి నాయక్, జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్, కళాశాల విద్యార్థులు, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం సిబ్బంది, కళాశాల ప్రొఫేసర్‌లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా కట్ట కృష్ణగౌడ్ వర్ధంతి

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో మాజీ సర్పంచ్, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ కట్ట కృష్ణగౌడ్ వర్ధంతిని ఆయన కుమారుడు కట్ట శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. కృష్ణగౌడ్ విగ్రహానికి పూలమాలలు



సమర్పించారు. ఈ సంధర్భంగా కట్ట కృష్ణగౌడ్ సేవలు మరువలేనివన్నారు. మండల కేంద్రానికి సర్పంచ్‌గా, పీఏసియస్ ఛైర్మన్‌గా వన్నె తెచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు పాల్గన్నారు. మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్, ఎంపీటీసి సభ్యురాలు మైలారం ఈదమ్మ, సుధగాని హరిశంకర్ గౌడ్,సీనియర్ పాత్రికేయులు సిఎచ్ రాజమల్లారెడ్డి, మర్రి కృష్ణారెడ్డి, గొడుగు చంద్రమౌళి, కుశంగల సత్యనారాయణ, కుక్కదువ్వ రామకృష్ణ, మైలారం రామకృష్ణ, జూపల్లి భరత్, మేడబోయిన గణేష్, బైసు రాజేష్‌పైలెట్, బండి బొందయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ సర్వీస్ సొసైటి జాతీయ అవార్డును అందుకున్న మెరుగు పెద్దయ్య



నేరేడుగొమ్ము మేజర్ న్యూస్ః మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మెరుగు పెద్దయ్య యాదవ్ గత 30 సంవత్సరాలుగా ఆర్‌ఎంపిగా ఉండి పేద ప్రజలకు వైద్య సేవలు, బాలల హక్కులపై పోరాటం, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడిగా జిల్లా వ్యాప్తంగా కార్మికుల సమస్యలపై పోరాటం చేసేందుకుగాను గుర్తించి అనేక రకమైన సామాజిక సేవలు చేసినందుకు గాను జూన్ 25వ తేదిన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన బహుజన వెస్టర్న్ రైటర్స్ ఏడవ రాష్టస్థాయి సమావేశం సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ వారు అందిచే అవార్డులలో భాగంగా జాతీయ ఛైర్మన్ నల్ల రాధాకృష్ణ చేతుల మీద అందుకున్నారు. అవార్డుకు సెలక్షన్ చేసిన రాష్ట్ర సెలెక్టడ్ కమిటీ మెంబర్ సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాల నుంచి 200 మంది డెలిగేట్స్ హాజరయ్యారు. ఆయన బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు మరింత ఉత్సాహంతో సామాజిక ఉద్యమాలలో పాల్గొని ప్రజలకు చేరువై సేవచేసానన్నారు.

# ఘనంగా అబ్బగోని రమేష్ జన్మదిన వేడుకలు

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ మున్సిపల్ వైస్ ఛైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని విద్యానగర్ మున్సిపల్ పార్కులో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కాలనీవాసులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ఆయన కేక్ కటింగ్ చేశారు. అనంతరం పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అన్ని పార్టీలకు చెందిన కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నేతలు ఆయనకు బొకేలు అందజేసి, శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పందుల ఈదయ్య గురువారం అనారోగ్యంతో చనిపోయారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దోటి నారాయణ పందుల ఈదయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులకు తన వంతు సహాయంగా రూ.10,000 ఆర్థిక సహాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో పులిపల్పుల మాజీ సర్పంచ్ పందుల మారయ్య, ఎంపీటీసీ బోలుగూరి లింగయ్య, కంభంపాటి సైదులు,పందుల అంజయ్య, సయ్యద్ ముక్తార్ పాషా, మునుగోటి యాదగిరి, జనగం లింగస్వామి, బొలుగూరి శంకరయ్య, బొలుగూరి యాదయ్య, బొలుగూరి గోపి పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి

## అధ్యక్షుడు పాలవరపు సంతోష్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఉచిత కంటి వైద్యం శిబిరమును సద్వినియోగం చేసుకోండని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పోలవరపు సంతోష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విలేకరులకు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తుంగతుర్తి వారి ఆధ్వర్యంలో మేడి విజన్ హాస్పిటల్ వారిచే ఈ నెల 28 శుక్రవారం రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో ఉదయం 10 నుండి మధ్యానం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని ఉచితంగా బస్సులో హైదరాబాదులోని హాస్పిటల్కు తీసుకువెళ్లి తీసుకు వస్తారని అన్నారు. కావున హెల్త్ కార్డులు ఉండి కంటి దోషం ఉన్న ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరినారు.

# చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

## ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అలీ

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల ప్రెస్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అలీ(వార్త పత్రిక), ఉపాధ్యక్షుడిగా కేశగోని పరమేశ్వర్ (నమస్తే తెలంగాణ), ప్రధాన కార్యదర్శిగా ఆరెకంటి రాధాకృష్ణ (ప్రజాపక్షం), కోశాధికారిగా గోవిందు ప్రసాద్ (వి3 న్యూస్ ఛానల్), సహాయ కార్యదర్శులుగా, కేశగోని వెంకటేష్ (మన తెలంగాణ), పోల అశోక్ (సూర్య), జోగు వెంకటేష్ (ప్రైమ్ 9)గౌరవ అధ్యక్షులుగా బాబన్న9 (నినాదం), కార్యవర్గ సభ్యులుగా ప్రవీణ్ శర్మ, విఠల్, సతీష్, సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షుడు అలీ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రిపోర్టర్లకు ధన్యవాదములు తెలిపారు. సహాయ కార్యదర్శిగా సూర్య రిపోర్టర్ పోల అశోక్ ఎన్నికపట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.